# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

శనివారం 06 జనవరి 2024 | 10పేజీలు


## వైద్య కళాశాల, ఆసుపత్రికి కావలసిన సహకారాన్ని ప్రాధాన్యత క్రమంలో అందిస్తాం

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య,కరీంనగర్ రూరల్**

కరీంనగర్ మెడికల్ కళాశాల, ఆసుపత్రికి అవసరమైన సహకారాన్ని ప్రాధాన్యత ప్రాతిపదికన అందజేస్తానని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి (మిగతా 2లో)

# అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమానికి కృషి

### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య రుద్రంగి**

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రుద్రంగి మండలం వీరునితండా గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమ ప్రారంభోత్సవానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి





ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ఆరు గ్యారంటీలకు గ్రామస్తుల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను (మిగతా 2లో)



## ప్రజల వద్దకే ప్రజా పాలన

### - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

**సూర్య- పెద్దపల్లి రూరల్**

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజల వద్దకే ప్రజా పాలన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మండలంలోని పెద్దకల్వల, పెద్దబోంకూర్, రాంపెల్లి గ్రామాలలో "ప్రజా పాలన" అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రజలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ప్రతి నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలి అనేదే ప్రభుత్వం యొక్క ఉద్దేశం అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో, 6 గ్యారంటీలను బాధ్యతాయుతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు (మిగతా 2లో)



## కార్యాలయం గోడలలో చెట్లను పెంచుతున్న అధికారులు!

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



2 లో..

### ఆరు గ్యారంటీ పథకాలను

## ప్రతి ఒక్కరు సద్వినియోగం పరుచుకోవాలి

### - పల్లె ప్రగతి రాష్ట్ర పరిశీలకురాలు దేవసేన

**సూర్య మల్యాల**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అభయ హస్తం, ఆరు గ్యారంటి పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని పల్లె ప్రగతి రాష్ట్ర పరిశీలకురాలు శ్రీ దేవసేన అన్నారు. శుక్రవారం మల్యాల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన (మిగతా 2లో)





### సింగరేణి అధికారులు వేసిన

## ఇనుప కంచెను తొలగించిన ఎమ్మెల్యే

### - ఇనుపకంచే వేసే పనులు నిలిపివేయండి

### - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి యాజమాన్యం రైతుల నుండి సేకరించిన భూములలోకి రైతులు వెళ్లి పనులు చేపట్టకుండా వేసిన ఇనుపకంచెను శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ బ్లేడ్ ట్రాక్టర్ తో తొలగించారు. వివరాల్లోకి వెళితే ఇక్కడి సింగరేణి సంస్థకు చెందిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ (ఓసిపి-4) ఏర్పాటు సమయంలో 30 ఏళ్ల క్రిందట స్థానిక పాముల పేట, లింగాపూర్, (మిగతా 2లో)


సూర్య

94929 83400

సూర్య దినపత్రికలో క్లాసిఫైడ్స్, అన్ని రకాల ప్రకటనలకు కొరకు సంప్రదించండి...

# సింగరేణి అధికారులు వేసిన ఇనుప కంచెను తొలగించిన ఎమ్మెల్యే

(మొదటి పేజి తరువాయి)

మేడిపల్లి గ్రామాలకు రైతుల నుండి భూములు సేకరించారు. అయితే ఇక్కడ బొగ్గు నిల్వలు తగ్గిపోవడంతో సింగరేణి యాజమాన్యం ఓసిపి-4 ప్రాజెక్టును మూసివేసింది. పాముల పేట గ్రామానికి చెందిన రైతులు వారి భూములలో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తుండడం, గ్రామంలో ఎవరైనా చనిపోతే ఇదే పొలాల గుండా గోదావరి నది వద్దకు నిమజ్జనానికి తీసుకవెళ్లేవారు. కానీ సింగరేణి అధికారులు తమ భూములు అన్యాక్రాంతం అవుతుండడంతో ఇట్టి భూములలో కి వెళ్ళవద్దంటూ గ్రామం చుట్టూ ఉన్న భూములకు ఇనుప కంచె వేయడంతో గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇనుప కంచె వేసే పనులను గ్రామస్తులు అడ్డుకున్నప్పటికీ అధికారులు తమ పని తాము చేసుకొని వెళ్లిపోయారు. ఇట్టి విషయాన్ని గ్రామస్తులు స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ కు చెప్పడం, అధికారులు వేస్తున్న కంచెతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందనే విషయాన్ని గ్రహించిన రాజ్ ఠాకూర్ వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఎమ్మెల్యే స్వయంగా తానే బ్లేడ్ ట్రాక్టర్ తో ఆ ఇంపకంచెను తొలగించడం కనిపించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేజ్ రామగుండం, పాముల పేట, లింగాపూర్, మేడిపల్లి భూనిర్వాసిత రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలపెట్టవద్దని, వెంటనే ఇనుప కంచె వేసే పనులను ఆపివేయాలని సూచించారు. ఈ విషయంపై అవసరమైతే ముఖ్యమంత్రితో స్వయంగా మాట్లాడి గ్రామస్తులకు అధికారుల నుండి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానని హామీ ఇచ్చారు. రైతు పక్షపాతిగా ఆపదలో ఉన్న రైతులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను గ్రామస్తులు అభినందించారు. ఎమ్మెల్యే వెంట రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్, మాజీ కౌన్సిలర్ దీటి బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పాసి శ్రీనివాస్, అంతర్గాం మండల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ గౌడ్, రామగుండం పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు సాదు రమేష్, బొద్దుల శంకర్, బీసీ సెల్ అధ్యక్షులు నామాల కుమార్, మైనారిటీ నాయకులు అత్తర్ పాష, ఎండి అలీమ్, సుధాగోని సతీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఆరు గ్యారంటీ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం పరుచుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

అభయ హస్తం, గ్యారంటి పథకాలలో అర్హులైన పేద ప్రజలు అందిపుచ్చుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత దరఖాస్తులలోని అన్ని అంశాలకు సంబంధించిన సమాచారాన్ని పూరించి కౌంటర్లలో అందజేసి రశీదు పొందాలని సూచించారు. అట్టి రశీదులను భద్రపరుచుకోవాలని, రానున్న కాలంలో పథకాలను మంజూరు చేసే అవసర సమయంలో చూపించవలసి ఉంటుందని సూచన ప్రాయంగా తెలిపారు. దరఖాస్తు దారులతో ముచ్చటిస్తూ వారు దేనికి ధరఖాస్తు చేసుకుంటున్నారు, పూర్తీ సమాచారాన్ని రాశారా లేదా అని విషయాన్నీ తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.ఎస్. దివాకర, ఆర్డిఓ నరసింహ మూర్తి, జిల్లా పంచాయతి అధికారి దేవ రాజ్, తహసిల్దార్ మునిందర్ ఎంపీడీవో వెంకటేష్ పాల్గొన్నారు.



# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వేతనాలు పెంచాలి

## -సిఅండ్ఎండి ఎన్.బలరాం కి వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన హక్కులు...సౌకర్యాలు కల్పించాలని సి అండ్ ఎండి ఎన్.బలరాం నాయక్ కి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టీయూ) ఆధ్వర్యంలో మెమోరాండం అందచేశారు. పది సంవత్సరాలుగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు గత ప్రభుత్వం పెంచలేదని, కాంట్రాక్టు కార్మికులు అనేక పోరాటాలు చేసినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం గానీ, సింగరేణి యాజమాన్యం గాని కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచే ప్రయత్నం కూడా చేయలేదని తెలిపారు. సింగరేణి లో ఐ ఎఫ్ టి యు పోరాటాల వల్ల గత 20 సంవత్సరాల క్రితం రోడ్ %ఒ% బిల్డింగ్ జీవోలు అమలు అయ్యాయని



అన్నారు. ఆ జీ.వో ల వేతనాలు ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు సరిపోవడం లేదని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు 11వ పి.ఆర్.సి లో భాగంగా 30 శాతం వేతనాలు పెంచడం జరిగిందన్నారు. కానీ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచలేదని తెలిపారు. అలాగే 2013వ సంవత్సరం నుండి సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రావలసిన హై పవర్ కమిటీ వేతనాలు అన్ని డిపార్ట్మెంట్ కాంట్రాక్టు కార్మికులకు కు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 11వ వేజ్ బోర్డులో కూడా హై పవర్ కమిటీ వేతనాలు 9/8/2023 రోజున అగ్రిమెంట్ అయిన వేతనాలు అన్ స్కిల్డ్ 1176/- రూపాయలు, సెమి స్కిల్డ్ 1206/-రూపాయలు, స్కిల్డ్ 1236/-, హై స్కిల్డ్ 1266/- కోల్ ఇండియాలో చెల్లిస్తున్నారని, కానీ సింగరేణి సంస్థలో కాంట్రాక్టు కార్మికులకు అమలు చేయడం లేదన్నారు. కాంట్రాక్టు కార్మికులకు క్వార్టర్ సదుపాయం కల్పించడం లేదని, కాంట్రాక్టు కార్మికుని కుటుంబానికి మెరుగైన వైద్య సౌకర్యం కల్పించడంలో సింగరేణి యాజమాన్యం వైఫల్యం చెందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి.బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ,మాజీ మంత్రి టీ. జీవన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు స్థానిక అంగడి బజార్లో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు కేక్ కట్ చేసి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాయికల్ మండల అభివృద్ధికి ఎమ్మెల్సీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, నియోజకవర్గం యూత్ కన్వీనర్ కొయ్యడి మహిపాల్,ఎద్దంది దివాకర్,పట్టణ మహిళా అధ్యక్షురాలు మమత,పట్టణ యూత్ అధ్యక్షులు బత్తినీ నాగరాజు,నాయకులు ఎద్దండి భూమారెడ్డి, గన్నవరం ప్రభాకర్,బాపురపు నరసయ్య,రాజీవ్, శేంశిర్,బత్తినీ భూమయ్య,మున్ను,శాకీర్,పోన్నం శ్రీకాంత్,కోల రవి,బొంగుని భుమగౌడ్, నరసింహారెడ్డి,రాకేష్ నాయక్, గుండేటి ఆనంద్, కొత్తపల్లి గోపాల్,జక్కుల రవి,అశోక్,రామ్ కి,సతీష్ ,లక్ష్మీనారాయణ,ప్రభాకర్,పాశం భూమయ్య, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయోధ్య శ్రీ సీతారాముల అక్షింతల శోభాయాత్ర శోభాయాత్ర

**సూర్య మంథని**



స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం నుంచి మున్సిపాలిటీ పరిధిలోని బోయినపేట కూచిరాజుపల్లి గ్రామస్తులు అయోధ్య శ్రీసీతారాముల అక్షింతలను శుక్రవారం శోభయాత్రతో తరలి తీసుకువెళ్లారు. మేళతాళాలతో శ్రీరామ జయ రామ జయ జయ రామ అంటూ భక్తి పారవశంతో అక్షింతలను తరలించారు. అయోధ్య రామతీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత కొద్దిరోజులుగా స్వామి వారి అక్షతలను భక్తులకు పంపిణీ చేస్తున్నారు. మంథని ప్రెస్ క్లబ్ సభ్యులకు ట్రస్ట్ వారు స్వామివారి అక్షంతలను భక్తి పూర్వకంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు కొత్త శ్రీనివాస్, గర్రెపల్లి వెంకన్న, సుదర్శన్, నరేందర్ రెడ్డి, భక్తులు అట్టెం రాజు., పోలు కానుకరాజు, పోతరవేణి లక్ష్మిరాజాం సబ్బని సమ్మయ్య.కుంట బద్రి గుండా రాజు తీగల సమ్మయ్య. పర్శవేణి మోహన్. ప్రయాకర్ రావు శ్యామ్, మిర్యాల శ్రవణ్, రాజయ్య, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే ప్రజా పాలన...

(మొదటి పేజి తరువాయి)

,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రెండు పథకాలను అమలు చేయడం జరిగిందని, మిగతా 4 పథకాలను ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఈ ప్రజా పాలనా దరఖాస్తుల స్వీకారణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, ఎంపీడీవో రాజు, తహసిల్దార్ రాజ్ కుమార్ ఎస్సి కార్పొరేషన్ ఈ డి మధుసూదన్ శర్మ, ఎంపీ ఓ సుదర్శన్, ఏ పీఎం దివ్య సర్పంచులు కారంగుల రమేష్ కారు పాకల మానస సంపత్ ఎంపిటిసిలు రుక్కమ్మ, మిట్టపల్లి వసంత, ఉప సర్పంచ్ సంతోష్ ,రమేష్, మిట్టపల్లి కంకాయ్య,మొట్టపల్లి శ్రీకాంత్, కల్వల తిరుపతి, సతీష్, రవి , రాజు, వెంకటేష్ మరియు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# వైద్య కళాశాల, ఆసుపత్రికి కావలసిన సహకారాన్ని ప్రాధాన్యత క్రమంలో అందిస్తాం,

(మొదటి పేజి తరువాయి)

అన్నారు. శుక్రవారం కరీంనగర్ మెడికల్ కాలేజీని జిల్లా కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ వైద్య కళాశాలలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ లక్ష్మీ నారాయణ మెడికల్ కళాశాల భవనం, పరికరాలు, మౌలిక సదుపాయాలు మరియు అధ్యాపకుల స్థితిని వివరించారు. ఎంబీబీఎస్ 1వ సంవత్సరం విద్యార్థులతో కలెక్టర్ సంభాషించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు శాలువా కప్పి సత్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య కళాశాల, ఆసుపత్రికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని ప్రాధాన్యత ప్రాతిపదికన అందజేయుటకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శంతన్, డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ లలితా దేవి ఆర్ ఎం ఓ డాక్టర్ నవీన మరియు డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఉదయ్ ఆదిత్య, అధ్యాపకులు,అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమానికి కృషి

(మొదటి పేజి తరువాయి)

తప్పకుండా అమలు చేస్తామని, అర్హులందరూ ప్రతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం వచ్చిన ఆరు రోజుల్లోనే ఆర్టీసీ ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండా 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. ఆరు గ్యారెంటీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులు సూచనల మేరకు మండలాన్ని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ఎంపీడీఓ శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డీసీసీ తీపిరెడ్డి మోహన్రెడ్డి, సర్పంచ్ గుగులోత్ మేన, ఎంపీడీఓ శంకర్, అధికారులు, నాయకులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# కార్యాలయం గోడలలో చెట్లను పెంచుతున్న అధికారులు!

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

హరితహారం లో భాగంగా మొక్కలను పెంచమని ప్రభుత్వాలు సూచిస్తుంటే ఆ విషయాన్ని బాగా వంట పట్టించుకున్నట్టున్నారు సిరిసిల్ల మున్సిపల్ అధికారులు. రోడ్లకు ఇరువైపులా భూమిపైన మొక్కలు పెంచడం కామనే, కానీ ప్రభుత్వ కార్యాలయాల గోడలపై చెట్లను పెంచడమే వెరైటీ అనుకున్నారేమో... సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం గోడలపై పెరిగిన మొక్కలు చెట్లు గా మారినా అధికారులు పట్టించుకోవడం లేదు. తమ కార్యాలయం పైన పెరుగుతున్న పిచ్చి మొక్కను తొలగించని అధికారుల పనితీరు పట్టణంలో పరిశుభ్రత పట్ల ఎలా ఉంటుందో ఊహించుకోవాల్సిందే. విషయానికి వస్తే సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం పై గోడలోనుండి ఏపుగా చెట్టు పెరుగుతున్న ఒక్క అధికారి పట్టించుకోకపోవడం గమనించాల్సిన విషయం. మొక్క ఇలాగే పెరిగితే గోడలకు తీవ్ర నష్టం జరగడం ఖాయం. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

# ముదిరాజుల అభివృద్ధి కాంగ్రెస్ తోనే.....

## - జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్

**సూర్య చిగురు మామిడి...**



తెలంగాణలోని ముదిరాజు మత్స్య కార్మికుల సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి, జెడ్పి ఫ్లోర్ లీడర్, చిగురు మామిడి జెడ్పిటిసి గీకురు రవీందర్ అన్నారు. శుక్రవారం ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బి అర్ ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు ఒరిగిందేమీలేదన్నారు గత 9 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ ఓటు బ్యాంకుగానే గుర్తించి, రాజకీయ అవసరాల కోసం వాడుకుందన్నారు. ముదిరాజులను బిసి-డి నుండి ఏ గ్రూపుకు మార్చే జీవోను అమలు చేయలేక పోయిందన్నారు. ముదిరాజులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వకుండా, నామినేట్ పోస్టులలో ప్రాధాన్యత కల్పించకుండా ముదిరాజుల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసిందన్నారు. అసెంబ్లీ ఎన్నిక ముందు కాంగ్రెస్ పార్టీ బీసీ సంక్షేమం కోసం పెద్దపీట వేస్తుందని, ముదిరాజులను బిసి డి నుండి ఏ గ్రూపుకు మార్చుతామని మేనిఫెస్టోలో ప్రకటించడం హర్షనీయమన్నారు. ఆ ప్రకటనకు అనుగుణంగానే తెలంగాణలోని ముదిరాజు సామాజిక వర్గం 70 శాతం వరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలిచిందన్నారు. అధికారంలోకి రాగానే కొత్త జిల్లాలలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అడహక్ కమిటీలను ఏర్పాటు చేయడం, తద్వారా రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ ఎన్నికల వైపు అడుగేయడం ముదిరాజుల అభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. బీసీ సంక్షేమ సంఘం మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ముదిరాజుల సంక్షేమం కొరకు, మత్స్యకార సంఘాల సంఘాల అభివృద్ధి కొరకు రాష్ట్ర స్థాయిలో వర్క్ షాప్ నిర్వహిస్తామన్నారు. ముదిరాజుల మనుగడ సమగ్ర అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందనే విశ్వసం కనబరుస్తున్నారన్నారు. రాబోయే కాలంలో సమస్యల సాధనకు సంఘాలన్నింటినీ ఏకతాటిపై తెచ్చి సమగ్ర అభివృద్ధిని సాధించేందుకు తగిన కార్యాచరణతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ పత్రిక సమావేశంలో బొమ్మరవేణి తిరుపతి ఎంపీటీసీ సభ్యులు, భాషవేని శ్రీనివాసు, పూరం రాజేశం, నీర్ల సతీష్, అట్ల అనిల్, బుస్సా భీమన్న, నెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ విద్యార్థులకు కరాటే బెల్టుల పంపిణి

**సూర్య,కరీంనగర్ రూరల్**

స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కి చెందిన విద్యార్థులకు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.ఎవి.నరేందర్ రెడ్డి శుక్రవారం కరాటే బెల్టులను ప్రదానోత్సవం చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే క్రీడలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా ఆత్మవిశ్వాసం, పోరాట పటిమను పెంపొందించే విధానాలను తెలుసుకుంటామని తెలిపారు. 30 మంది విద్యార్థులకు ఎల్లో బెల్ట్స్, 25 మంది విద్యార్థులకు ఆరెంజ్ బెల్ట్స్, 15 మంది విద్యార్థులకు గ్రీన్ బెల్ట్స్, 5 మంది విద్యార్థులకు బ్లూ బెల్ట్స్ 5 మంది విద్యార్థులు మెరున్ బెల్ట్స్ గెలుచుకున్నారని అభినందించారు. భవిష్యత్ నిర్వహించబోయే మరిన్ని దశలలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని నిరూపించి ఉ త్తమంగా ఉండాలని సూచించారు.కరాటేలో చాలా రకాలుగా విభజన ఉంటుందని వాటికి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని గుర్తు చేశారు. స్త్రీలు విధిగా కరాటే నేర్చుకోవడమే కాకుండా వాటిలోని విభాగాలను తెలుసుకొని పట్టు సాధించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు కొనసాగాలని తెలిపారు .ప్రపంచంలో చాలా మంది కరాటేను ఇష్టపడతారని ఆ రంగంలో రాణించ డానికై ప్రత్యేక శిక్షణ తీసుకుంటారని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో కరాటే చీఫ్ ఇన్స్ట్రక్టర్ వసంత్ కుమార్, ట్రేనర్, వివిధ బ్రాంచిల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయబృందం, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయుష్కు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆయుష్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్య ంలో 2024 నూతన క్యాలెం డర్ను ఆయుష్ శాఖ వరంగల్ ప్రాంతీయ ఉపసంచాల కులు డాక్టర్ బి.రవినా యక్ ఆవిష్కరించారు. శుక్రవారం రోజు న స్థానిక రామ్ నగర్ ఆయుష్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన కుటుంబ సమస్యలను పరిష్కరించుకునే విధంగా యూనియన్ వారి ఉద్యోగస్తుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. ఉద్యోగస్తుల సూచనలు మేరకు యూనియన్ పని చేయాలి అని సూచించారు.ఫార్మసిస్టుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఫార్మసిస్టులు తమకు ఉద్యోగ విరమణ వరకు ఎలాంటి పదోన్నతులు లేకుండా ఫార్మసిస్టులుగానే మిగిలిపోతున్నామని ఆవేదన చెందారు .పదోన్నతి విషయమై సానుకూలంగా స్పందించి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు .ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆయుర్వేద సీనియర్ వైద్యాధికారి డాక్టర్ సంజీవ్ కుమార్ ,కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆయుష్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు దేవసాని సుధాకర్ ,ప్రధాన కార్యదర్శి సిరిపురం రాజేశ్వర్, కోశాధికారి విజయేందర్, ఉపాధ్యక్షులు జలంధర్, పుష్పలత, సంయుక్త కార్యదర్శులు ఉమాపతి, లక్ష్మణ్, ప్రేమలత, శైలజ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు మహేష్ ,కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, విజయ్ కుమార్, రీటా సునీత,నిర్మల, బ్రహ్మచారి మరియు కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాల ఫార్మసిస్టులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటికీ అయోధ్య అక్షింతలు

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల పరిధిలోని చీమలకుంటపల్లి గ్రామంలో శు క్రవారం శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య లో రామ మందిర నిర్మాణం పూర్తి చేసుకుని రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఈనెల 22న తేదిన ఆవిష్కృతం అవుతున్న సందర్భంగా అయోధ్య రాములవారి అక్షింతలను ప్రతి ఇంటింటికీ అందజేశారు. ఈకార్యక్రమంలో కంటె భాస్కర్, రామిడి కృష్ణ మూర్తి, దానబోయిన రాజు కుమార్, గాదె మల్లయ్య, గాదె రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగరపాలక సంస్థ 60వ డివిజన్ పరిధిలోని ప్రతి ఇంటికి అయోధ్య రాముని అక్షింతలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని బిజెపి నాయకులు కాంటెస్టెడ్ కార్పొరేటర్ శానగొండ శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. డివిజన్లోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికి అక్షింతలు వితరణ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. అయోధ్య రామ మందిరం నిర్మాణం కోసం ఎంతోమంది త్యాగాలు చేశారని, నాడు కర సేవలో పాల్గొనే భాగ్యం లేకపోయినా నేడు అయోధ్య రాముని అక్షింతల పంపిణీ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నామని శ్రీనివాస్ తెలిపారు. 500 ఏళ్ల హిందువుల కల నెరవేరుతుందని,ఈనెల 22న అయోధ్య రామ మందిర ప్రారంభంతో మళ్లీ రామరాజ్యం వస్తుందన్నారు.

## అభయహస్తం దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన కలెక్టర్ పమేల

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తు ల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పలువురు దరఖాస్తు దారులను అడిగి తెలుసుకున్నారు. అభయహస్తం దరఖాస్తుల స్వీకరణకు 6వ తేది చివరి రోజు కావడంతో అర్హులైన వారు అందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అలాగే సరిపడా దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని అన్ని వార్డులలో కేంద్రాలు ఏర్పాటు చేసి దరఖాస్తు లు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం తహసీల్దార్ జక్కని నరేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, కమిషనర్ శాంతి కుమార్, మేనేజర్ డి. ప్రశాంత్,కౌన్సిలర్ లు పాల్గొన్నారు.



## ప్రజా పాలన నిరంతర ప్రక్రియ

### - సర్పంచ్ పంజాల అనూష - సతీష్ గౌడ్

**సూర్య, వీణవంక**



ప్రజా పాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పంజాల అనుష సతీష్ గౌడ్ పేర్కొన్నారు. వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో అభయహస్తం పథకాల దరఖాస్తుల ప్రక్రియను పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పంజాల అనుష సతీష్ గౌడ్ పరిశీలించి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు రాకముందే ఆరు గ్యారెంటీలకు హామీ ఇచ్చిందో దానికి కట్టుబడి పథకాలను ఇప్పుడు అమలు చేస్తున్నామని, ప్రతి పథకం లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా పాలన కార్యక్రమం దరఖాస్తు చేసుకుంటున్న మహిళలను వివరాల అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ప్రజా పాలన కార్యక్రమం అన్నది నిరంతర ప్రక్రియగా జరుగుతుందని, ఎవరైనా దరఖాస్తు చేసుకోలేకపోతే మళ్లీ గ్రామ పంచాయితి కార్యదర్శి కి దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. కాగా వీణవంక మండలం శ్రీరాములపేటలో 352, రెడ్డిపల్లిలో 710, రామకృష్ణపూర్ లో 143, పోతిరెడ్డిపల్లిలో 805 ప్రజలు దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో తిరుమల్ రావు, ఏవో గణేష్, ఏఈ రాంబాబు, వీరితో పాటు చింతల హరీష్ రెడ్డి, పోతుల నర్సయ్య, ఆడిగొప్పుల సంపత్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ కి సన్మానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలానికి నూతన ఎస్ఐ గా పదవి బాధ్యతలను స్వీకరించిన వంశీకృష్ణని పాడి ఉదయ్ నందన్ రెడ్డి టీం శాలువా తో ఘనంగా సన్మానించారు. వంశీకృష్ణ మాట్లాడుతూ వీణవంక మండల కేంద్రంలో సామాజిక కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన కలిగించే ప్రతి కార్యక్రమంలోనూ నేను పాల్గొంటానని, యువత చెడు దారుల వైపు వెళ్లకూడదని తెలిపారు. దేశ భవిష్యత్తు యువతతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

**సూర్య, వీణవంక**



ఇటీవల బదిలీలలో భాగంగా వీణవంక మండలానికి ఎస్ఐగా వంశీకృష్ణ వచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎస్ఐ వంశీకృష్ణను ఉప సర్పంచ్ ఫోరం వీణమక మండల ఉపాధ్యక్షులు ఊట్ల దేవయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కె. లూకా, అంబేద్కర్ వైస్ ప్రెసిడెంట్ ఉట్ల శ్రీనివాస్ లు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు.



## జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారుడు భరత్ కు ఘన సన్మానం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

జాతీయ స్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపికైన హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామ జడ్పీ పిఎస్ పాఠశాల విద్యార్థి భరత్, పిఈటి రవికుమార్ లను శుక్రవారం ఘనంగా సన్మానించారు. అనంతరం హెచ్ఎం సురేందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన భరత్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం గొప్పదైన విషయమని, అతనిలోని క్రీడా నైపుణ్యాన్ని గమనించి మంచి శిక్షణ ఇచ్చిన రవి కుమార్ అభినందనీయుడని అన్నారు. భరత్ మరిన్ని పోటీలలో తన సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మట్టెడ ప్రకాష్, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన పిట్టల కుమారస్వామి అనే వ్యక్తి శుక్రవారం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి శుభాకాంక్షల వెల్లువ

**సూర్య జగిత్యాల**

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు, కార్యకర్తలు శుక్రవారం జగిత్యాలలోని ఇందిరా భవన్ వద్ద క్యూ కట్టారు. వందలాది మంది అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు, కుటుంబ సభ్యుల మధ్య ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కేకు కట్ చేశారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లురి లక్ష్మణ్ కుమార్ తో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, వందలాది మంది అభిమానులు, కుల సంఘాల నాయకులు, పోలీస్ అధికారులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి పూలబోకెలు అందించి, శాలువాలతో సన్మానించారు. కేక్ కట్ చేసి,



స్వీట్లు పంపిణీ చేశారు..జీవన్ రెడ్డి జిందాబాద్ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ అభిమానులు నినాదాలు చేశారు.

వందలాది మంది అభిమానుల నినాదాల మధ్య ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని భారీ గజమాల తో ఘనంగా సన్మానించారు.

అభిమానుల మధ్య శాంతి కపోతాన్ని ఎగుర వేశారు. నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు.

**సూర్య జగిత్యాల**

జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, ఎన్న కిషన్ రెడ్డి, పాత్రికేయులు పెండెం మహేందర్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి73 వ జన్మదిన వేడుకలను జగిత్యాల పట్టణంలోని అంబెడ్కర్ చౌరాస్తాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ యువ నాయకులు తాటిపర్తి రాంచంద్రా రెడ్డి, తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి లు జీవన్ రెడ్డి బర్త్ డే కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఈసందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్న%శీ% కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పెండింగులో ఉన్న జగిత్యాల జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇతర సంక్షేమ పథకాలను



అందించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో మాట్లాడి పరిష్కరించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కోరారు.కార్యక్రమంలో జగిత్యాల సీనియర్ పాత్రికేయులు సాక్షి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కందుకూరి శశిధర్, వార్త బ్యూరో ఎల్లాల రాజేందర్ రెడ్డి, పన్నాల లక్ష్మారెడ్డి, సిరిసిల్ల వేణుగోపాల్, రాగుల గోపాలాచారి,బెజ్జంకి సంపూర్ణ చారి, రాజ్ కుమార్, రంజిత్,బాస మహేష్, కాంగ్రెస్ నాయకులు గాజుల నగేష్, పులి రామ్, ఎన్న%శీ% మధుకర్ రెడ్డి, వంగల అమర్, గంగాదర్, దయ్యాల శంకర్, మారు గంగారెడ్డి, పన్నీర్ సతీష్, మ్యానపురి మహేష్, దరి, ముష్కరి బాలాజీ,తదితరులు పాల్గొన్నారు.



## కరపత్రాలు ఆవిష్కరణ

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణం దినదినాభివృద్ధి చెందుతూ విస్తరిస్తూ పరిసర గ్రామాల ప్రజలకు చేయుతనంది ంచడమే కాకుండా రెవెన్యూ డివిజ న్గా, నియోజకవర్గ కేంద్రంగా, రెండవ గ్రేడ్ పురపాలక సంఘంగా ఎదిగిన ఎక్కడి సమస్యలు అక్కడే వున్నాయని వాటి పరిష్కారానికి పార్టీలకతీతంగా నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు,మేధావులు కోరుట్ల డెవలప్మెంట్ ఫోరంలో చేరాలని ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు చెన్న విశ్వనాథం, పేట భాస్కర్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో ఫోరమ్ సభ్యులతో కలిసి ఫోరంలో చేరండి పట్టణాభివృద్ధికి తోడ్పాలనే కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోరుట్ల డివిజన్గా, నియోజకవర్గ కేంద్రాలుగా విరసిల్లుతున్న అ స్థాయికి తగ్గ ప్రభుత్వ కార్యాలయాలు,అధికారులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని మరో పది డిమాండ్ల సాధనకై ఈ ఫోరం ఏర్పాటైందన్నారు. ఈకార్యక్రమంలో ఫోరమ్ నాయకులు రుద్ర శ్రీనివాస్, రాసకొండ పెద్ద దేవయ్య,పాతర్ల విజయ్,దాసరి రమేష్, రంజిత్ కుమార్, రాంబాబు, బింగి లక్ష్మి కాంతం,సంజయ్,నగేష్, అంజయ్య,తుక్కరాం తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎండీ నజుముద్దీన్ ఎన్నిక

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎండి నజీముద్దీన్ ఎన్నికైనట్లు కోరుట్ల నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సింగరావు తెలిపారు. గురువారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజక వర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా నియామక పత్రాలను ఎండి నజీముద్దీన్ కి అందజేశారు. అనంతరం ఎండీ నజీముద్దీన్ (నజ్జు ) మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,పట్టణ ఉప అధ్యక్షులు నయీం,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు కోర్టులకు భౌతికంగా హాజరుకానక్కరలేదు

**సూర్య జగిత్యాల టౌన్**



సాక్ష్యాల నమోదుతో కూడిన న్యాయపరమైన విచారణలో తప్ప ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు భౌతికంగా న్యాయ స్థానాలకు హాజరు కానక్కర లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని న్యాయవాది,తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్అస్సోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు . ప్రభుత్వ అధికారులను, ఉద్యోగులను కోర్టులకు పిలిపించడం, వస్త్ర ధారణపై వ్యాఖ్యలు చేయడం పై సుప్రీంకోర్టు కీలక మార్గదర్శకాలు జారీచేసిందన్నారు.అధికారులను కించపరిచేలా మాట్లాడడం,వారి వేషాదరణ పై వ్యాఖ్యలు చేసే విషయంలో జాగ్రత్తగా ఉండాలని కింది కోర్టులను హెచ్చరించింది. కోర్టు ముందు హాజరు కావాలని జారీచేసే సమన్ల విషయంలోనూ మార్గదర్శకాలు పాటించాలని స్టాండింగ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ను బుధవారం విడుదల చేసింది.ఏకపక్షంగా కోర్టులకు పిలిపించడంలో ప్రభుత్వ అధికారులకు మినహాయింపు ఇవ్వాలని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ ,జస్టిస్ జే బి పార్థివాలా ,జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. మార్గదర్శకాలను దేశంలోని అన్ని కోర్టులు తప్పని సరిగా అనుసరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.గత ఏడాది ఇద్దరు సీనియర్ అధికారులు హాజరు కావాలని అలహాబాద్ హైకోర్టు సమన్లు జారీచేసింది దీన్ని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సవాల్ చేసింది.దీనిపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ప్రభుత్వ అధికారులను తరుచుగా కోర్టులకు పిలిపిస్తే ప్రజలకు అందించే సేవలకు ఇబ్బందులు కలుగుతాయని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది.ఆఫీడవిట్ల ద్వారా సమస్యలను పరిష్కరించే విషయాన్ని ఆలోచించాలని సుప్రీంకోర్టు కింది కోర్టులకు సూచిందని హరి ఆశోక్ కుమార్ వివరించారు.

## ప్రజాపాలన పరిశీలన

**సూర్య, మెట్ పల్లి**



పట్టణంలో ఇరవై ఐదవ వార్డులో జరిగిన ప్రజా పాలనలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించి వార్డు ప్రజలకు ఆరు గ్యారెంటీల గురించి వివరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నరసింగరావు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని పథకాల గురించి వివరించాలని ఆదేశించారు. అలాగే ప్రజలందరూ ఆరోగ్యారెంటీ ల పథకాలకు దరఖాస్తుల ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వార్డు కౌన్సిలర్ మరి సహదేవ్, కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జ్, పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి పూదరి రాముగౌడ్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎంఎ ముకీం, కౌన్సిలర్లు యామ రాజయ్య, ఎండి షాఖీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం శేఖర్, కంభ సురేష్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సోమిడి శివ, మైనార్టీ నాయకుడు ముజ్జు, సీనియర్ నాయకులు ఉల్లందుల రమేష్, వన్నెల శశి,సతీష్ మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ లో చేరిక

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా ఆయనను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.యనతోపాటు కౌన్సిలర్లు లోకిని వెంకటేష్ ,నాయకులు ఆడెపు మధు, ఎండి రహీం లు కూడా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని అన్నారు.వీరిని జువ్వాడి నర్సింగరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

## ప్రమాదకరమైన డివైడర్లను వెంటనే తొలగించాలి

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి:**



మండల కేంద్రంలోని వివేకనంద చౌరస్తా కూడలిని శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆర్బి, పంచాయితీ రాజ్ అధికారులతో కలిసి పరిశీలించారు. గత ప్రభుత్వంలోని అధికారులు కొద్ది రోజుల క్రితం ఎటువంటి ఇంజనీర్ల పర్యవేక్షణ లేకుండా డివైడర్ల నిర్మాణ చేపట్టడం జరిగిందని, దాని వల్ల చాలా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అట్టి ప్రమాదాలకు కారణమవుతున్న డివైడర్లను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీరి వెంట మున్సిపల్ కమిషనర్ రమేష్, సిఐ రమణమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగనబట్ల దినేష్, నాయకులు వేముల రాజేష్, అయ్యోరి మహేష్ ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణకు అడ్డు కట్ట

**సూర్య మేడిపల్లి**



మండల కేంద్రము తో పాటు కట్లకుంట గ్రామానికి శుక్రవారం రోజు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మేడిపల్లి ఎస్ ఐ శ్యామ్ రాజ్ పట్టుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ శ్యామ్ రాజ్ మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేఖంగా ఇసుకను తరలిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉచిత నేత్ర శిబిరం నిర్వహణ

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని ఎస్సారెస్పీ క్యాంపు లో శుక్రవారము లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మూడుసార్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి శిబిరం నిర్వహణ జరుగుతుందని తెలిపారు. అలాగే గుండెకు సంబంధించిన శిబిరాలు జరుగుతయనీ అన్నారు. ఈరోజు ఎనబైమంది వరకు శిబిరానికి హజరుయ్యరని, వారిలో ముప్పై మందికి పైగా కంటి ఆపరేషన్ల కోసం రేకుర్తి కంటి హాస్పిటల్ కు పంపించినట్లు తెలిపారు. అనంతరం పేదవారికి సేవా కార్యక్రమాలు మరియు పేద విద్యార్థిని, విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయడం, అలగే వృద్ధులకు చలికాలంలో చెద్దర్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ క్యాషియర్ ఇల్లేందుల శ్రీధర్, వడ్డేపల్లి శ్రీనివాసన్, శ్రీనివాసరావు, అరుణ్ దీప్ గౌడ్, పోలీస్ శ్రీనివాస్, ఆల్ రౌండ్ గంగాధర్,ఇల్లెందుల వెంకటేశ్వర్లు,కోటగిరి తిరుమల చారి, జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# మానసిక ధృఢత్వంతో మంచి ఫలితాలు సాధ్యం

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మనిషి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి మానసిక ధృఢత్వం చాలా కీలకమని, మానసిక ధృఢత్వంతో ఉన్న అవరోధాలను అధిగమించి చేసే పనులలో మంచి ఫలితాలు సాధించవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ అన్నారు. లూయిస్ బ్రెయిలీ 215వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం సఖీ వన్ స్టాప్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన వేడుకలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ పాల్గోన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి అదనపు కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం మానసికంగా ధైర్యంగా ఉంటూ జీవితంలో లక్ష్యం ఏర్పాటు చేసుకొని వాటి సాధన దిశగా



కృషి చేయాలని, ఇతరులకు సైతం దివ్యాంగులు మార్గనిర్దేశం చేసే స్థాయికి ఎదగాలని అన్నారు. మనలో ఉన్న లోపాలను కాకుండా మనలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ అద్భుత విజయాలను సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు. దివ్యాంగుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తుందని, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. అంధుల సమస్యలను జిల్లా స్థాయిలో పరిష్కరించ డానికి తమ వంతు కృషి చేస్తామని,మిగిలిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదిస్తామని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, పెద్దపల్లి జిల్లా అంధుల సంఘం అధ్యక్షులు జి.సత్యనారాయణ మాట్లాడుతూ అంధుల విద్యాభ్యాసం కోసం సులువుగా ఉండే విధంగా లిపిని రూపొందించి, వారి జీవితాలలో వెలుగును నింపిన నిరంతర పరిశోధకుడు లూయిస్ బ్రెయిలీ అని, 1809వ సంవత్సరంలో జనవరి 4వ తేదీ జన్మించారని, ఆయన 6 చుక్కలతో కొత్త లిపి రుపొందించారని అన్నారు . అనంతరం జిల్లాలోని దివ్యాంగులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్కరించి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అంధుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సిడిపిఓ కవిత, సంబంధిత అధికారులు, దివ్యాంగులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## టేలాండ్ ప్రాంతం పంటలకు నీరందించడమే లక్ష్యం

**- కాలువల వెంట ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పెద్దపల్లి నియోజకవర్గంలోని రైతాంగం సాగుచేసిన టేలాండు ప్రాంత పంట పొలాలకు సాగు నీరంధించడమే మా లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శు క్రవారం ఆయన ఎస్సారెస్పీ అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి రేవెల్లి మెయిన్ కెనాల్ నుండి ఇదిలాపూర్ వరకు ఎస్సారెస్పీ కెనాల్ కాల్వలను పరిశీలించారు. రేవెల్లి మెయిన్ కెనాల్ ఓ టీ మరియు పెద్దపూర్ చెరువును సందర్శించారు. ఎమ్మెల్యే విజయరమణ రావు ఎస్సారెస్పీ అధికారులు డి ఈ తో కలిసి రేవెల్లి మెయిన్ కెనాల్ ఓ టి ని పరిశీలించి అక్కడి నుంచి పెద్దాపూర్ చెరువును పరిశీలించి శాశ్వతంగా ఊసేన్మియా వాగులోకి నీటిని విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పెద్దాపూర్ చెరువు మత్తడులను అధికారులతో కలిసి పరిశీలించి నీటి విడుదలపై పలు సూచనలు చేశారు. శాశ్వతంగా హుస్సేన్ మియా వాగు ద్వారా టేలెండు గ్రామాల రైతులు ఎల్లప్పుడూ పంటలు పండించుకునే విధంగా మా రైతంగానికి ఎప్పుడు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఇరిగేషన్ అధికారులు సహకరించాలని కోరారు.అనంతరం ఇరిగేషన్ డి ఈ మరియు అధికారులు స్పందించి శాశ్వత ప్రణాళిక కోసం ఆలోచన చేస్తామని ఎమ్మెల్యే కు హామీ ఇచ్చినట్లు తెలిపారు. పెద్దపల్లి మండలం గుర్రం పల్లె నుంచి కాల్వ శ్రీరాంపూర్ మండలం ఇదిలాపూర్ వరకు జరుగుతున్న డి 83.22 ఆర్ కాలువల మరమ్మతు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. గత పది సంవత్సరాలుగా ఎస్సారెస్పీ కాలువలో పూడిక చెత్తాచెదారం నుండి ఉండడం వలన జాఫర్ ఖాన్ పేట ఇదిలాపూర్ గ్రామాల రైతులకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. దీనిపై రైతుల ఇబ్బందులను తన దృష్టికి తీసుకురాగా ఎక్స్ వెటర్ ల సహాయంతో కాలువల లోని పూడిక, చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వెంట కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, డి ఈ రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి మునీర్, జిల్లా ఉపాధ్యక్షులు బైరి రవి గౌడ్,శ్రీరాంపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాజనవేన సదయ్య, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సజ్జు, ఎండి కలిమోద్దీన్, పెద్దాపూర్ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి,మాజీ నీటి సంఘం చైర్మన్ లింగయ్య గౌడ్,జూల్లపల్లి మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్ రైతులు ఉన్నారు.

## ఆధార్ అప్డేట్ కోసం అదనపు చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఆధార్ అప్ డేట్ సమయంలో నిర్ణీత రుసుం మాత్రమే చెల్లించాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ శుక్రవారం తెలిపారు. ఆధార్ కార్డులో మన వివరాలను అప్ డేట్ చేసుకునే సమయంలో రిసిప్ట్ లో వచ్చే రుసుము డబ్బులు మాత్రమే చెల్లించాలని, అధిక డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డు కేంద్రాలు, మీ-సేవ కేంద్రాలలో అధిక డబ్బు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ టికెట్ పై "లంక" గురి..!

**- అధిష్టానం ఆశీర్వాదం తనకే నంటు ధీమా.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామానికి చెందిన లంక సదయ్య రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ టికెట్ తనకే వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద ఎస్సీ నియోజకవర్గమైన పెద్దపల్లి పార్లమెంటు 1962లో ఏర్పడగా నియోజకవర్గంలో ఇప్పటివరకు మాల సామాజిక వర్గానికి అన్ని పార్టీలు పెద్దపీట వేస్తున్నాయని, ప్రస్తుతం మాదిగ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టిక్కెట్ కేటాయిస్తుందని అందులో తనకే టికెట్ కేటాయించాలని ఢిల్లీ స్థాయిలో పెద్దలను కలిశానని లంక తెలిపారు. అధిష్టానం ఆశీస్సులు తనకే ఉంటాయని ఏది ఏమైనా పెద్దపల్లి పార్లమెంటు బరిలో నిలిచేందుకు తన ప్రయత్నాలను కొనసాగిస్తున్నానన్నారు. కాల్వ శ్రీరాంపూర్ జెడ్పిటిసిగా, రెండు పర్యాయాలు మల్యాల గ్రామ సర్పంచ్ గా సేవలందించానని, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకత్వంలో అనుభవం తనకు ఉందని పెద్దపల్లి పార్లమెంటు టికెట్ సంపాదించి ఎన్నికల్లో గెలవాలని కృతనిశ్చయముతో లంక పావులు కదుపుతున్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మల్యాల గ్రామం తో పాటు మండలంలో అత్యధిక మెజార్టీ తీసుకురావడానికి తన వంతు కృషి లేకపోలేదన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధికంగా మాదిగ సామాజిక వర్గం అత్యధిక ఓటు శాతం కలిగి ఉందని కాంగ్రెస్ అధిష్టానం ఈసారి మాదిగలకే టికెట్ కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ నాకే వస్తుందని దళిత సంఘాలు తన వెంటే ఉన్నాయని, పార్లమెంటు పరిధిలో తనకు అన్ని నియోజకవర్గాల ప్రజలతో సంబంధాలు ఉన్నాయని, అధిష్టానం ఆలోచించి ఒక్కసారి అవకాశం కల్పించాలని లంక కోరారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి**

**సూర్య ముత్తారం**



ప్రజాపాలన కార్యక్రమాన్ని గ్రామాలలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన స్థానిక ఎంపీటీసీ, మండల తాహశీల్దార్, ఎంపీడీవోలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో అభయ హస్తం, ఆరు గ్యారెంటీల అమలుకై చేపట్టిన ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకునేందుకు వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించారు. అధికారులు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ మేరకు గ్రామాల్లోని ఆరు గ్యారంటీలు, అభయ హస్తం లాంటి పథకాలకు అర్హులైన ప్రతి పౌరులు దరఖాస్తు చేసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ బీ రాజేశ్వరి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ వేణుమాధవ్, ఎంపీటీసీ దొడ్డ గీతా రాణి, హెడ్ కానిస్టేబుల్ సురేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాకేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## రాజ్ ఠాగూర్ ను ఘనంగా సన్మానించిన లారీ యజమానులు

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మొదటిసారిగా శుక్రవారం అసోసియేషన్ కార్యాలయానికి వచ్చిన ఆయనకు లారీ యజమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లారీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని, ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నేరుగా తన వద్దకు వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని, తన పరిధిలో కానీ సమస్యలను సైతం అవసరమైతే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత నెల 24న జరిగిన లారీ అసోసియేషన్ ఎన్నికల్లో ఎన్నికైన నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కుందూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు కదారి సంతోష్ రావు, ప్రధాన కార్యదర్శి గంటం దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శి గుర్నె బాబు రావు, కోశాధికారి పాకాల నరసింహారెడ్డి తో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను లారీ యజమానులు ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు లారీ యజమానులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లక్కమారి కాపు కుల గ్రామ శాఖ అధ్యక్షుడిగా దేవయ్య మల్లారెడ్డి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊషన్నపల్లి లక్కమారి కాపు కుల గ్రామ శాఖ అధ్యక్షుడిగా దేవయ్య మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం గ్రామంలో లక్కమారి కాపు కుల సంఘం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేవయ్య మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడిగా మంద రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముస్కు జీబు తిరుపతి, సహాయ కార్యదర్శిగా ముస్కు కొండాల్ రెడ్డి, కోశాధికారిగా ముస్కు డిగ్రీ తిరుపతి, ముఖ్య సలహాదారులుగా అనుముల ట్రాక్టర్ రాజిరెడ్డి, పెంతల ఐలయ్య, మంద మల్లారెడ్డి కార్యవర్గ సభ్యులుగా ముస్కు అంజిరెడ్డి, దండ రామన్న, బక్కల రామన్న, ముస్కు చిన్న సతీష్, అనుముల శంకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దేవయ్య మల్లారెడ్డి మాట్లాడుతూ లక్కమారి కాపు కుల సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందులకు కుల సంఘం సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటింటికి అయోధ్య రాముల వారి అక్షింతలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని ఇదిలాపూర్ గ్రామంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం గడపగడపకు అయోధ్య రాముల వారి అక్షింతలను పంపిణీ చేశారు. వందలాది ఏళ్ల చరిత్ర గల అయోధ్య లో నిర్మించిన రామాలయం ప్రారంభోత్సవ నేపథ్యంలో గ్రామంలో గడప గడపకు రాముల వారి అక్షింతలు పంపించగా ప్రతి ఇంటికి అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ దొంతరవేన రజిత తిరుపతి, గ్రామస్తులు అనష మోహన్ రెడ్డి, తోట శ్రీధర్, రానవేన రవీందర్, బండారి సదానందం ,సిద్ధం శ్రీనివాస్, పనికేల ప్రదీప్ తదితరులు ఉన్నారు.



# సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది

## - కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పద్మశాలి కళ్యాణ మండపం లో పవర్లూమ్ పరిశ్రమ ప్రతినిధులతో కేకే మహేందర్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతినిధులు కేకే మహేందర్రెడ్డి ముందు ఉంచారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మారినంత మాత్రాన నేత కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు మారవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టి కేవలం నెల రోజులే పూర్తయినందున సమస్యను పరిష్కరించేందుకు కొంత సమయం వేచి ఉండాలని పరిశ్రమ ప్రతినిధులను కోరారు. సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమ అభివృద్ధికి గత ప్రభుత్వం చేసిన మంచి చెడులను తాను ప్రస్తావించబోవనన్న కేకే మహేందర్ రెడ్డి, గతంలో కంటే మెరుగైన సంక్షేమ పథకాలు



సిరిసిల్ల నేత కార్మికుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకొస్తుందని హామీ ఇచ్చారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల తాలూకు బిల్లుల బకాయిలను ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. నేత పనితనంలో ఎంతో పేరు ఉన్న సిరిసిల్ల నేతన్నల కీర్తిని మరింత ఇముడింపజేసేలా సిరిసిల్ల పట్టణంలో వస్త్రాలు రూపొందించాలని కోరారు. అగ్గిపెట్టెలో పట్టే పట్టు వస్త్రాలు నేసిన ఖ్యాతి సిరిసిల్ల నేతన్నలదని ఆయన గుర్తు చేశారు. బతుకమ్మ చీరల పేరుతో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం వల్ల రాష్ట్రవ్యాప్తంగా సిరిసిల్లకు చెడ్డ పేరు వచ్చిందని, నాసిరకం చీరలు ఉత్పత్తి వల్ల ఈ పరిస్థితి దాపురించిందని ఆయన అన్నారు. దీనికి నేతన్నలను తప్పు పట్టడం లేదన్న కేకే మహేందర్ రెడ్డి, గత ప్రభుత్వం చేసిన తప్పిదమన్నారు. ఈ సందర్భంగా పవర్లూమ్ పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్డర్లను సిరిసిల్ల పరిశ్రమకు ఇప్పించడం ద్వారా పవర్లూమ్ పరిశ్రమ మనుగడకు సహాయపడాలని కోరారు.పరిశ్రమలు ఉపయోగిస్తున్న విద్యుత్తుకు పూర్తిస్థాయిలో సబ్సిడీ అందించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను వెంటనే ఇప్పించాలని లేనట్లయితే 15 రోజుల అనంతరం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బందుకు వెనకాడబోమని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య, పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణ, పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల సత్యం,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడెపు రవీందర్, సిపిఐ నాయకులు పంతం రవి, సిపిఎం నాయకులు మూషం రమేష్,కోడం రమణ లతోపాటు ఆసాముల సంఘం నాయకులు,పవర్లూమ్ పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.



## పోరాడి ఓడిన ప్రెస్ క్లబ్- అదరగొట్టిన పోలీస్ టీం

### -ఉత్కంఠ గా కొనసాగిన పోలీస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ క్రీడా మైదానంలో శుక్రవారం ఉదయం రాజన్న సిరిసిల్ల పోలీస్, సిరిసిల్ల ప్రెస్ క్లబ్ మధ్య జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా కొనసాగింది. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో పోలీస్ శాఖ,సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ క్రికెట్ పోటీని ఏర్పాటు చేశారు. 12 పరిమిత ఓవర్ల ఈ మ్యాచ్లో రాజన్న సిరిసిల్ల పోలీస్ టీం గెలుపొందింది.తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేపట్టిన సిరిసిల్ల ప్రెస్ క్లబ్ టీం 12 ఓవర్లలో 83 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు. అనంతరం 84 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రాజన్న సిరిసిల్ల పోలీస్ టీం 11 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేదించి గెలుపొందింది.

**- ప్రజాస్వామ్య పరిరక్షణలో పోలీసులు, పాత్రికేయులు కీలకం**

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో పోలీసులు, పాత్రికేయుల బాధ్యత కీలకమైనదని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.శుక్రవారం జరిగిన పోలీస్,ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో విజేతలకు ఆయన బహుమతులు అందించడంతోపాటు రాజన్న సిరిసిల్ల పోలీస్ టీంకి కెప్టెన్ గా కూడా వ్యవహరించారు. పూర్తిస్థాయిలో మ్యాచ్ ఆడడం తో పాటు ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధాన ఉత్సవంలో ఆయన మాట్లాడుతూ ఒత్తిడిని తగ్గించేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విధులు నిర్వర్తించిన పోలీసు సిబ్బంది,పాత్రికేయులకు ఆటవిడుపుగా ఉండేందుకు క్రికెట్ మ్యాచ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసులు,పాత్రికేయుల మధ్య సంబంధాలు మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో పాటు అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి, సిరిసిల్ల డిఎస్పి ఉదయ్ రెడ్డి, సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ కుమార్, సీనియర్ పాత్రికేయులు భద్రాచలం,ఊరడి మల్లికార్జున్,తవుటు వెంకటనారాయణ లతోపాటు పాత్రికేయులు పోలీసులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరణ

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున సెస్ ఏఈ గా స్రవంతి బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా వీర్నపెల్లి మండల సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, ఎంపీపీ భులసంతోష్ నాయక్, వీర్నపెల్లి సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు ఎడ్ల సాగర్, సెస్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేష్ మాట్లాడుతూ సంస్థ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉండి విధి నిర్వాహణ లో మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలాభివృద్ధి.

### - జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణరాఘవరెడ్డి

**సూర్య కోనరావుపేట**



బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి అన్నారు.శుక్రవారం కోనరావుపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాలు అభివృద్ధి చెందాయని అని అన్నారు.కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వం తండా వాసులు స్వయం పాలన చేసుకోవాలని తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చారని అన్నారు.పల్లె ప్రగతి కార్యక్రమాలతో గ్రామాల రూపు రేఖలు మారాయన్నారు. మండలంలో సుమారుగా 5 కోట్ల జిల్లా పరిషత్ నిధులతో పలు అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. మండలంలో 28 గ్రామ పంచాయితీ లకు 22 నూతన గ్రామ పంచాయితీ భవనాలను మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. గ్రామాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే గ్రామస్తులు ఐక్యతతో ఉండాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్, సర్పంచ్ మల్యాల దేవయ్య, ఎంపీటీసీ పల్లె మంజుల రవీందర్ రెడ్డి, మార్క్ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్,సర్పంచుల ఫోరమ్ కన్వీనర్ గోపు పర్శరాములు,కార్యదర్శి నవీన్,ఉప సర్పంచ్ రవీందర్ గౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గం,నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన పలువురు నాయకులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తంగళ్ళపల్లి మండలం దేశపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు జడ్పిటిసి పుర్మాని మంజుల లింగారెడ్డి ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో హస్తం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన దోపిడీ,నిరంకుశ పాలనతో విసుగు చెంది కాంగ్రెస్ పార్టీ పై భరోసాతో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని పార్టీలో చేరమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్,గడ్డం నర్సయ్య, చొప్పదండిప్రకాశ్,,గోనె ఎల్లప్ప,పుర్మాని లింగా రెడ్డి, శ్రీకాంత్ గౌడ్,పొన్నాల పరుశురాం,గట్టు ఎల్లా రెడ్డి, లింగారెడ్డి,శేఖర్,అన్నల్దాస్ భాను తదితరులు పాల్గొన్నారు.






## మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతాం.

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలం గుండన్నపల్లి గ్రామం లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ న్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 6 గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని మహిళల కళ్ళలో సంతోషాన్ని చూడటానికి ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రెండు గ్యారెంటీలను అమలు చేశారు. మిగిలిన నాలుగు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రానున్న రోజుల్లో మిగిలిన నాలుగు గ్యారెంటీలను అమలు చేస్తాము.ప్రజలు పాలనను సద్వినియోగం చేసుకొని దరఖాస్తులు సమర్పించాలి.అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందేలా కృషి చేస్తాము.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొప్పుల లక్ష్మి, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ , ఎంపీటీసీ అక్కినపల్లి ఉపేందర్ , ఉపసర్పంచ్ బోరు అంజయ్య, జెడ్పి సీఈవో గౌతం రెడ్డి , ఆర్డీవో పులి మధుసూదన్, తాసిల్దార్ పుష్పలత , ఎంపీడీవో రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి ,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామం భవన నిర్మాణ సుతారీ సంఘం నూతన కార్యవర్గం ను సి ఐ టి యు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు గుంటుకు నరేందర్, ఈసంపల్లి రాజేల్లయ్య అధ్వర్యంలో నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ భవన నిర్మాణ సూతరి సంఘం అధ్యక్షులుగా న్యాత మోహన్,ప్రధాన కార్యదర్శి గజ్జెల సుమన్,ఉపాధ్యక్షులు గౌరి రాజు,కోశాధికారి నందే అశోక్ లను ఎన్నికైనారు. అధ్యక్షులు న్యాత మోహన్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక సంఘ అభివృద్ధి కి కృషి చేస్తునని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఈసంపల్లి బాబు కార్యవర్గ సభ్యులు ధర్మయ్య,నర్సయ్య,ఆనందం, కనకయ్య,నారాయణ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు..

## నేడు మండలానికి ఎమ్మెల్యే "కవ్వంపల్లి" రాక.

**సూర్య. ఇల్లంతకుంట.**

నేడు శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారయణ రానున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.ఉదయం 9.30 గంటలకు రేపాకకు,10:30గంటలకు సోమారంపేట11:30గంటలకుగొల్లపల్లె, వెంకట్రావపల్లె గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం1:30గంటలకు అనంతగిరి పోచమ్మ తల్లి ని దర్శనం చేసుకోనున్నారు. సర్పంచ్ లు, ఎంపిటిసి లు,అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు, విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కోరపల్లి నూతన గ్రామపంచాయతీ శిలాఫలకాన్ని తొలగించాలి

సూర్య, జమ్మికుంట రూరల్

జమ్మికంట మండలంలోని కోరపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో కొత్తగా నిర్మించినటువంటి నూతన గ్రామపంచాయతీ భవనానికి పెట్టిన శిలాఫలకంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పేరు పెట్టకపోవడం ఆక్షేపనియమని, ఆ శిలా ఫలకాన్ని వెంటనే తొలగించాలని బిజెపి కిసాన్ మోర్చ జమ్మికుంట మండల అధ్యక్షుడు గిరవేన ఐలయ్య డిమాండ్ చేశారు. ప్రోటోకాల్ పాటించవలసిన అధికారులు, పాలకవర్గం దానిని విస్మరించడం జరిగిందని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సూచన మేరకే కోరపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం కావాలని బీజేపీ పార్టీ ఎంపీ బండి సంజయ్ కుమార్ పేరు పెట్టలేదని, అధికారులు కూడా ఎమ్మెల్యేకు భయపడి దీనికి వత్తాసు పలికారని ఆయన తెలిపారు. అధికారికంగా ఉండవలసిన శిలాఫలకంలో భార్యల పేరు పక్కన భర్తల పేర్లు పెట్టడం చట్ట విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ప్రోటోకాల్ కు విరుద్ధంగా వున్న శిలాఫలకాన్ని వెంటనే తొలగించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఐలయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లేనట్లయితే గ్రామ పంచాయితీ ముందు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.





## వికసిత భారత్ ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతాలు.

సూర్య, రాయికల్



రాయికల్ మండలంలోని ధర్మాజీపేట్ గ్రామంలో వికసిత భారత్ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు. అలాగే చిన్నపిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రాధా, గ్రామ సర్పంచ్ మారంపల్లి స్నేహ హరీష్,ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ సుధాకర్, అంగన్వాడి ఉపాధ్యాయులు ప్రమీల,అనురాధ, ఏఎన్ఎం దేవేంద్రమ్మ,ఆశ కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు

సూర్య మల్యాల

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు జగిత్యాల జీవన్ రెడ్డి నివాసంలో అయన ను కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు వీరభత్తిని శోభారాణి దారం ఆది రెడ్డి కాంగ్రెస్ నాయకులు శనిగారపు తిరుపతి తాళ్ల హరినాథ్ దూడం రామాంజనేయులు లక్ష్మణ్ చారి కార్తీక్ నవీన్ మారుతి దిలీప్ తదితరులు పాల్గొన్నారు



## ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

సూర్య కోనరావుపేట

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలోని ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులుగా జిన్న అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా అదరవేని శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గా జిన్న రాజయ్య లను ఎన్నుకున్నారు.



## గ్రామాల అభివృద్ధికి కృషి చేసింది, చేస్తున్నది జీవన్ రెడ్డి.

సూర్య, రాయికల్

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అధికార పక్షంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవ చేయడంతో పాటు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నది ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అని గ్రామాల నాయకులు పేర్కొన్నారు.కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలోని ఇటిక్యాల, రామాజీపేట,భూపతిపూర్,బోర్నపల్లి,వడ్డె లింగాపూర్ తదితర గ్రామాల్లో నాయకులు ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరే నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు కొమ్ముల రాధ ఆదిరెడ్డి,గంగారెడ్డి,.శ్రీనివాస్ యాదవ్,జలంధర్ రెడ్డి,మహేందర్ గౌడ్,సాగర్,శేఖర్ రెడ్డి,మోహన్ రెడ్డి, సుధీర్ రెడ్డి,రాములు,కిరణ్ రెడ్డి,కోడిపెల్లి ఆంజనేయులు,జలపతి,కవిత శ్రీనివాస్, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

సూర్య గన్నేరువరం

గన్నేరువరం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం భవనంలో నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు, అధ్యక్షులుగా రంగనవేణి లక్ష్మీ నర్సు, ఉపాధ్యక్షులుగా బోయిని మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా దామ రాజయ్య, కార్యవర్గ సభ్యులుగా బోయిని కుమార్, గరిగి రాయమల్లు, రంగనివేని తిరుపతి, బోయిని అంజయ్య, రంగనివేని లక్ష్మయ్య వెంకటి,కున, యాదగిరి లను ఎన్నుకున్నారు, కుల బంధువులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సమయానుకూలంగా బస్సులను నడపండి

సూర్య సిరిసిల్ల టౌన్

విద్యార్థులకు ఉదయం సాయంత్రం అనుకూల సమయానికి బస్సులు లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ కి వినతి పత్రం ఇచ్చారు.వారు మాట్లాడుతూ సరియైన సమయంలో బస్సులు లేకపోవడం తో క్లాస్ లకు హాజరు కాలేక పోతున్నారని,కొన్ని స్టేజ్ లలో బస్సులు అపడం లేదని అన్నారు.సాయంత్రం ఇంటికి వెళ్ళే వేళలో విద్యార్థులు రెండు మూడు గంటలు బస్సుల కోసం ఎదురు చూడటం జరుగుతుందని అన్నారు.డిగ్రి ఎగ్జామ్స్ జరుగుతుండడంతో విద్యార్థులకు ఇబ్బంది కలుగ కుండా చూడాలి,విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అనుకూల సమయానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మట్టే శ్రీనివాస్,నవీన్,జగన్, భాను, నరేష్,తిరుపతి,రాకేష్, సంపత్ ,కార్తిక్,ఆశీర్వాద్, రాహుల్,ఆదిత్య,నవీన్ లు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు విశేష స్పందన

సూర్య, సెంటినరీ కాలనీ 03 :

రామగిరి మండలంలోని రాజాపూర్, జల్లారం గ్రామాల్లో ఆర్డిఓ హనుమాన్ నాయక్ ,ఎంపీడీఓ ఇనుముల రమేష్, ఎమ్మార్వో రామచంద్రరావు, స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్, డిఎల్పీఓ రాంబాబు, సర్పంచ్ లు పాశం ఓదెలు, హరీష్ లతో కలిసి ప్రజా పాలన కార్యక్రమాన్ని రామగిరి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆరెల్లి దేవక్క కొమురయ్య ప్రారంభించడం జరిగింది. అనంతరం ప్రజల వద్ద నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆరు గ్యారెంటీ ల పథకాలతో ప్రజల కల నెరవేరుతుందని ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాటం భాస్కర్,డిప్యూటీ తహసీల్దార్ రాకేష్, ఎంపీటీసీ మల్లెపల్లి సుకన్య రవీందర్, దుర్గా ప్రసాద్, ఏఈలు రవికుమార్, శృతి,ఆర్ఐ రాజబాబు, ఏవో మోహన్, మెడికల్ ఆఫీసర్స్ ప్రదీప్,చంద్ర శేఖర్, ఎపిఎం స్వరూప రాణి, మరియు అన్ని శాఖల అధికారులు, స్థానిక ఉప సర్పంచులు, వార్డు సభ్యులు , ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కలవెన శ్రీకాంత్,పుల్లెల కొమురయ్య,పుల్లెల సతీష్, మొగిళి రేణుక, కశేటి తిరుపతి, కన్నూరి వెంకటి, లోటేటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఎలువక ఓదేలు, కోనేటి సత్యనారాయణ, సాగర్, మడిపెల్లి స్వామి,అధిక సంఖ్యలో ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..మైనార్టీ కాంగ్రెస్ నాయకులు

సూర్య బోయినపల్లి



బోయినపల్లి మండలం గుండన్న పల్లి గ్రామానికి చెందిన ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ జన్మదిన పురస్కరించుకుని శుక్రవారం రోజు జిల్లా మైనార్టీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నజీర్, జిల్లా మైనార్టీ సెల్ నాయకులు రఫీ హరికృష్ణను కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎయిడ్స్ నియంత్రణపై కళాజాత బృందంచే అవగాహన

సూర్య, జమ్మికుంట

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిపిఎం డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎయిడ్స్ నియంత్రనపై నటరాజ్ కల్చరల్ మీడియా కళాజాత బృందం వారిచే జమ్మికుంట మార్కెట్ బస్టాండ్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాకారులు తమ ఆట పాటలతో హెచ్ఐవి, ఎయిడ్స్ పైన ప్రజలను చైతన్యపరిచి, ప్రజలలో అవగాహన కల్పించారు. ప్రజలు హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉండాలని, ఎయిడ్స్ వ్యాధి అంటూ వ్యాధి కాదని, ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారి పట్ల వివక్షత చూపకూడదని, ఈ వ్యాధి ఏ విధంగా సోకుతుందో తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎంపిడబ్ల్యూఎస్ వనిత మైత్రి పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ స్టాఫ్ సదానందం, నాయుడమ్మ ఎల్.డబ్ల్యూ.ఎస్ లింక్ వర్క్ సొసైటీ సభ్యుడు రాజు, నటరాజ్ కల్చరల్ మీడియా కళాజాత బృందం కళాకారులు సందీప్ రావు, గోనెల సమ్మన్న, నాగరాజు, మమత, మధు, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మానసిక ధృఢత్వంతో మంచి ఫలితాలు సాధ్యం

### -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మనిషి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి మానసిక ధృఢత్వం చాలా కీలకమని, మానసిక ధృఢత్వంతో ఉన్న అవరోధాలను అధిగమించి చేసే పనులలో మంచి ఫలితాలు సాధించవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ అన్నారు. లూయిస్ బ్రెయిలీ 215వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం సఖీ వన్ స్టాప్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన వేడుకలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ పాల్గోన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి అదనపు కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం మానసికంగా ధైర్యంగా ఉంటూ జీవితంలో లక్ష్యం ఏర్పాటు చేసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని, ఇతరులకు సైతం దివ్యాంగులు మార్గనిర్దేశం చేసే స్థాయికి ఎదగాలని అన్నారు. మనలో ఉన్న లోపాలను కాకుండా మనలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ అద్భుత విజయాలను సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు. దివ్యాంగుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తుందని, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. అంధుల సమస్యలను జిల్లా స్థాయిలో పరిష్కరించ డానికి తమ వంతు కృషి చేస్తామని,మిగిలిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదిస్తామని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, పెద్దపల్లి జిల్లా అంధుల సంఘం అధ్యక్షులు జి.సత్యనారాయణ మాట్లాడుతూ అంధుల విద్యాభ్యాసం కోసం సులువుగా ఉండే విధంగా లిపిని రూపొందించి, వారి జీవితాలలో వెలుగును నింపిన నిరంతర పరిశోధకుడు లూయిస్ బ్రెయిలీ అని, 1809వ సంవత్సరంలో జనవరి 4వ తేదీ జన్మించారని, ఆయన 6 చుక్కలతో కొత్త లిపి రుపొందించారని అన్నారు . అనంతరం జిల్లాలోని దివ్యాంగులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్కరించి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అంధుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సిడిపిఓ కవిత, సంబంధిత అధికారులు, దివ్యాంగులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## ఇష్టానుసారంగా రోడ్ల తవ్వకాలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా రోడ్లను తవ్వి అలానే వదిలేస్తుండటంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదనీ సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రోడ్లను తవ్వాలంటే ముందుగా మున్సిపాలిటీ నుంచి అనుమతి పొందడంతో పాటు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఇచ్చిన అంచనా ప్రకారం ముందుగానే డబ్బులను డీడీ రూపంలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. అయితే ఈ నిబంధనలు ఏవీ పాటించకుండా పైప్ లైన్స్, డ్రైనేజీ లైన్లను కలపడం కోసం ఎక్కడపడితే అక్కడ తవ్వి అలానే వదిలేస్తున్నారనీ పేర్కొన్నారు. దీంతో అక్కడ గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదనీ, ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతులు లేకుండా రోడ్లు తవ్వుతున్న వారిని గుర్తించి జరిమానాలు విధించడంతో పాటు భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు.

## నేడు మండలంలో మంత్రి పర్యటన

**సూర్య చిగురు మామిడి.....**



చిగురుమామిడి మండలంలో నియోజకవర్గ ఎంఎల్ఏ బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతులు మీదుగా లంబాడి పల్లె గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం, అలాగే గాగిరెడ్డి పల్లె గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ఉదయం 10:30 గంటలకు ప్రారంభిస్తున్నట్లు లంబాడి పల్లె గ్రామ సర్పంచి నాగేల్లి వకుల, గాగిరెడ్డి పల్లె సర్పంచ్ సన్నిల వెంకటేశం తెలిపారు.

## పెన్నులు బుక్ లు అందజేసిన సర్పంచ్ అక్కనపల్లి జ్యోతి కరుణాకర్..

**సూర్య, చొప్పదండి**

సూర్య, చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం ప్రజలు ఎలాంటి పుష్పగుచ్చాలు కానీ శాలువాలు కానీ తీసుకురావద్దని మానవతా దృక్పథంతో చిన్నారుల కోసం పెన్నులు కానీ బుక్స్ కానీ తీసుకువస్తే పేద విద్యార్థుల చదువు కోసం ఉపయోగపడతాయని ఆలోచన ఎంతో గొప్పదని బోయినపల్లి మండలం స్తంభంపల్లి సర్పంచ్ జ్యోతి కరుణాకర్ అన్నారు. పూల గుచ్చాలకు, శాలువకు బదులు పెన్నులు, బుక్కులు అందజేశామని.అదేవిధంగా గ్రామంలో ఉన్న పలు సమస్యల ఆయన దృష్టికి తీసుకెళ్లామని.ఎమ్మెల్యే దానికి సానుకూలంగా స్పందించారని సర్పంచ్ అక్కెనపెల్లి జ్యోతి కరుణాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాగల మనోజ్,గడ్డం భార్గవ్, తంగళ్ళపల్లి హరీష్, భీమరి సాగర్, సేపురి సాయి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కూచిపూడిలో గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన లాస్య

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన కూచిపూడి నృత్య కళా ప్రదర్శనలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు హుజురాబాద్ కు చెందిన కే. లాస్య సాధించింది. కాగా ఆమె హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి ఏకశిలా పాఠశాలలో 4 వ తరగతి చదువుతుంది. కూచిపూడి నృత్య పోటీలలో పాల్గొని వరల్డ్ రికార్డ్ ఆఫ్ గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించుకొని ఎంపిక కావడం వలన ఆనందం వ్యక్తం చేస్తూ చిన్నారిని అభినందిస్తూ, పాఠశాల చైర్మన్ డా. గౌరు తిరుపతి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. లాస్య నృత్య గురువు శ్వేత తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ దినేష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎన్. కిరణ్మయి, స్టాఫ్ ఇంచార్జి డి. నరేష్, సూపర్ వైజర్ పి. మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## గాయపడ్డ గీతా కార్మికున్ని పరామర్శించిన వీరస్వామి గౌడ్

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన గీతా కార్మికుడు ముంజాల తిరుపతి గౌడ్ (56) గత నెల 27 తేదీన ప్రమాదశావత్తు తాటి చెట్టు పై నుండి పడి తీవ్రగాయల పాలై ఎడమ కాలు విరిగి మంచానికే పరిమితం అయ్యాడు. శుక్రవారం బాధితుడు తిరుపతి గౌడ్ ను సర్వాయిపాపన్న మోకుదెబ్బ (గౌడ సంఘము) రాష్ట్ర వ్యవస్థాపక అద్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్, స్థానిక గౌడ సంఘం అద్యక్షులు సిరిసెటి ఓదెలు గౌడ్ తో కలిసి పరామర్శించారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన ఎక్స్ గ్రేషియా విషయం పై ఆబ్కారీ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని మనో ధైర్యాన్ని అందించారు.



## మైతాపూర్ లో శ్రీరామ తీర్థ అక్షింతల వితరణ.

**సూర్య,రాయికల్**

మండలంలోని మైతాపూర్ గ్రామంలో అన్ని కుల సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో ఇంటింటికి శ్రీరామ తీర్థ అక్షింతలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని నాయకులంతా కలిసికట్టుగా శ్రీరాముల వారి అక్షింతలను ఘనంగా ఎదుర్కొని వాటి యొక్క విశిష్టతను తెలుపుతూ ఇంటింటికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని కులసంఘాల సభ్యులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గాంజా మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

### -ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు

**సూర్య ముత్తారం**

రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, ముత్తారం పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం ముత్తారం బస్ స్టాండ్ ఏరియా లో గాంజా ఇతర మాదక ద్రవ్యాల వాడకం, విక్రయ%శీ% అరికట్టడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే దుష్ప్రభావాలు వాటిని అమ్మటం, వాడటం జరిగినపుడు పోలీసులు నమోదు చేసే కేసులు ఎంత కఠినంగా ఉంటాయో వివరించటం జరిగింది. సైబర్ నేరాల పై కూడా అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన నిరంతర ప్రక్రియ

### - సర్పంచ్ పంజాల అనూష - సతీష్ గౌడ్

**సూర్య, వీణవంక**

ప్రజా పాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పంజాల అనుష సతీష్ గౌడ్ పేర్కొన్నారు. వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో అభయహస్తం పథకాల దరఖాస్తుల ప్రక్రియను పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పంజాల అనుష సతీష్ గౌడ్ పరిశీలించి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు రాకముందే ఆరు గ్యారెంటీలకు హామీ ఇచ్చిందో దానికి కట్టుబడి పథకాలను ఇప్పుడు అమలు చేస్తున్నామని, ప్రతి పథకం లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా పాలన కార్యక్రమం దరఖాస్తు చేసుకుంటున్న మహిళలను వివరాల అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ప్రజా పాలన కార్యక్రమం అన్నది నిరంతర ప్రక్రియగా జరుగుతుందని, ఎవరైనా దరఖాస్తు చేసుకోలేకపోతే మళ్లీ గ్రామ పంచాయితి కార్యదర్శి కి దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. కాగా వీణవంక మండలం శ్రీరాములపేటలో 352, రెడ్డిపల్లిలో 710, రామకృష్ణపూర్ లో 143, పోతిరెడ్డిపల్లిలో 805 ప్రజలు దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో తిరుమల్ రావు, ఏవో గణేష్, ఏఈ రాంబాబు, వీరితో పాటు చింతల హరీష్ రెడ్డి, పోతుల నర్సయ్య, ఆడిగొప్పుల సంపత్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి నేమ్ ప్లేట్ గిఫ్ట్ గా ఇచ్చిన అభిమాని

**సూర్య జగిత్యాల అర్బన్**



పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అభిమాని నేమ్ ప్లేట్ బహుమానంగా అందించాడు. జగిత్యాల రూరల్ మండలం సంగంపల్లి గ్రామానికి చెందిన గుగ్గిల్ల వెంకటేశ్ వృత్తి రీత్యా వడ్రంగి పని చేస్తాడు. వెంకటేష్ నేమ్ ప్లేట్ స్వయంగా టేకు కర్ర పై తయారుచేసి శుక్ర వారం జగిత్యాల ఎం ఎల్ సి నివాసంలో జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలో తాను రూపొందించిన నేమ్ ప్లేట్ అందించాడు. వెంకటేష్ అభిమానానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

## స్కూల్ బస్సును ఢీ కొట్టిన ...ఆర్టీసీ బస్సు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల కల్వచెర్ల గ్రామం వద్ద ఆర్టీసీ బస్సు స్కూల్ బస్సును ఢీ కొట్టింది. ప్రమాదవశాత్తు బస్సులో ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. జాగ్రత్తగా బస్సులను నడపాలని పలువురు కోరారు. ఏదైనా ప్రమాదం జరిగితే భారీ నష్టం జరుగుతుందని అన్నారు. ప్రతి నిత్యం రోడ్డు మీద ప్రయాణించే వారికి ఎటువంటి ప్రమాదం కలగకుండా బస్సులను జాగ్రత్తగా నడపాలని కోరారు.